RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 29 మార్చి 2026

quicktodaynews.com



### దేవరయాంజాల్‌లో ఘనంగా

## శ్రీ సీతారాముల పట్టాభిషేకం

**మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**



**మేడ్చల్ ప్రతినిధి, (క్విక్ టుడే న్యూస్)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం మరియు శ్రీరాముని పట్టాభిషేక కార్యక్రమాలు అత్యంత వైభవంగానిర్వహించబడ్డాయి.పలువురుదాతలసహకారంతో ఆలయ అర్చకులు కందాళ సీతారామ చార్యులు మరియు ఇతర అర్చకుల ఆధ్వర్యంలో నిన్న సీతారాముల కల్యాణం ఘనంగా జరగగా,ఈరోజు ప్రొద్దుటూరి వెంకట నారాయణ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముని పట్టాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శామీర్‌పేట్ తహసిల్దార్ సుచరిత ,భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న దాతలు శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్లు దాసరి గోపాల్ రెడ్డి,పేండంలక్ష్మినారాయణ,పన్నాల వీరారెడ్డి,పన్నాల సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,భక్తులు చింతల శ్రీనివాస్ రెడ్డి,జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎస్ వై,అశోక్,నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,భక్తులుబర్రెంకబావి కిషోర్ సాయిరెడ్డి,బర్రెంకబావి విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ ధర్మకర్తలు,వివిధ పార్టీల నాయకులు,భక్తులు పిన్నింటి ధర్మారెడ్డి,వలందాసు మురళి గౌడ్,మిర్యాలకర్ సాయి కుమార్,పన్నాల బాల్ రెడ్డి,పెద్ది కోండల్ రెడ్డి,బెబండి జంగారెడ్డి,పీసరి నవపాల్ రెడ్డి,తిరుపతి శంకర్ గౌడ్,సింగం డాక్టర్ రామ రావు,పట్నం నర్సింహారెడ్డి,పిన్నింటి సుధాకర్ రెడ్డి,మోటె బాలయ్య,బర్ల అనంతరెడ్డి,కట్ట రాంరెడ్డి,బక్కోళ్ల శ్రీనివాస్,బర్రెంకబావి పట్టాభి రెడ్డి,పట్నం రాంరెడ్డి ,పొట్లచెరువు నాగులు,పన్నాల నితిన్ రెడ్డి,పన్నాల శ్రీపాల్ రెడ్డి,బర్ల నరేందర్ రెడ్డి,కుకూనూర్ వినోద్,రంగప్పగారి నాగరాజ్ గౌడ్,నేమూరి రాంచందర్ గౌడ్,దండోత్కర్ రాజ్ మోహన్,అల్లేగంగాధర్,ఆకుల ఉమాపతిప్రతి సంవత్సరం కళ్యాణం రోజు మామిడిపల్లి మధుసూదన్ రావు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించే విధంగానే ఈ సంవత్సరం కూడా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈరోజు పట్టాభిషేకం అన్నప్రసాద దాతలు పట్నం నర్సింహారెడ్డి,మిర్యాలకర్ సాయి కుమార్,పిన్నింటి సుధాకర్ రెడ్డి,గణపురం రాజు,భీమిడి మహిపాల్ రెడ్డి,బర్ల నరేందర్ రెడ్డి,పొట్ల చెరువు వినయ్ కుమార్,బెబండి జంగారెడ్డి,రంగప్పగారి నాగరాజు గౌడ్,సముద్రాల సురేష్ గుప్తా,కట్ట శశిధర్ రెడ్డి,కౌవిడె కుమార్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్లు,మాజీ ధర్మకర్తలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ వార్డు సభ్యులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,స్థానిక ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రేవంత్ సర్కారులో

## దివ్యాంగుల సంక్షేమం నిర్లక్ష్యం

**సిద్దిపేటలో ప్రభుత్వంపై దివ్యాంగుల ఆందోళన**



**సిద్దిపేట, మార్చి28 (క్విక్ టుడే న్యూస్):**

సిద్దిపేట జిల్లా దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన రూ.6 పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమయంలో ఇతర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా సంబంధిత మంత్రులు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమ హక్కులను గౌరవించాలని డిమాండ్ చేస్తూ "చలో హైదరాబాద్ -- చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ సహా పలువురు పాల్గొన్నారు.

### కాజిపల్లి అంగన్వాడీ కేంద్రంలో

## ఈసిసిఈ డే కార్యక్రమం

**పాల్గొన్న 23వ డివిజన్ కార్పొరేటర్ బెంద్రం సునీత రాజిరెడ్డి ,24వ డివిజన్ కార్పొరేటర్ కొలాని కవిత వెంకట రెడ్డి**

**రామగుండం మార్చి 28**

గోదావరిఖని లో మాతంగి కాలని శనివారం మాతంగి కాలని-4 అంగన్వాడీ కేంద్రంలో ఈ సి సి ఈ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పిల్లలచే నృత్యాలు వారి తల్లిదండ్రుల ఆద్వీర్యంలో చేయించడం జరిగింది. దీనికి ముఖ్య అతిదులుగా 23 వ డివిజన్ కార్పొరేటర్ బెంద్రం సునీత రాజిరెడ్డి, 24వ డివిజన్ కార్పొరేటర్ కొలాని కవిత వెంకట రెడ్డి ,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ మమత అంగన్ వాడి ఉపాధ్యాయులు స్వప్న , పద్మ, సుజాత, పిల్లలు, తల్లిదండ్రులు , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిపాలెంలో భూ దందా దుమారం

**అధికారుల మౌనంపై పలు అనుమానాలు?**

**పరవాడ మండలం తలదించుకునే పరిస్థితి**

**కలెక్టర్, తాసిల్దార్ బాధ్యత ఎక్కడ?**

**పరవాడ రెవెన్యూ కార్యాలయంలో లోకనాయకుడి పెత్తనం?**



**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం మంత్రిపాలెం... పేరు చిన్నదైనా, జరుగుతున్న అక్రమాలు మాత్రం పెద్ద ఎత్తున రాష్ట్ర దృష్టిని ఆకర్షించేలా ఉన్నాయి. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి, పేదల కోసం ఉద్దేశించిన స్థలాలు కోట్ల రూపాయల వ్యాపారంగా మారుతున్నాయి. కానీ బాధ్యత వహించాల్సిన అధికారులు మాత్రం చూస్తూ ఊరుకుంటున్నారు అన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. సర్వే నంబర్ 266లో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జా కథ ఇప్పుడు గ్రామం మొత్తం తెలిసిన ఓ బహిరంగ రహస్యంగా మారింది. ముందుగా తాత్కాలిక కట్టడాలు, తర్వాత శాశ్వత నిర్మాణాలు... ఇదే ప్లాన్. అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగుతున్నా ఎవరూ అడిగే పరిస్థితి లేదు. ఇది ఒక్కరోజులో జరిగిన వ్యవహారం కాదు. నెలలుగా సాగుతున్న ఈ అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తినా, రెవెన్యూ శాఖ గ్రామంలో జరుగుతున్న ప్రతి చిన్న విషయానికీ స్పందించే రెవెన్యూ వ్యవస్థ, ఇంత పెద్ద అక్రమాల విషయంలో ఎందుకు మౌనం వహిస్తోంది? ఇక జిల్లా స్థాయి పర్యవేక్షణ ఎక్కడ? అనకాపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయం వెళ్లలేదా? లేకపోతే తెలిసినా చర్యలు







స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

**రాజకీయ అండ -- అధికారుల అజాగ్రత్త...**

స్థానిక రాజకీయ నాయకుల అండతో ఈ భూదందా నడుస్తోందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఒక వర్గం వెనుక నుంచి వ్యూహాలు రచిస్తుంటే, మరో వర్గం బహిరంగంగా అండగా నిలుస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ రాజకీయ ముసుగులో జరుగుతున్న భూ దోపిడీని ఆపాల్సిన అధికారులు మాత్రం చేతులు ముడుచుకుని కూర్చోవడం అనుమానాలకు తావిస్తోంది.

**తాసిల్దార్ ఎక్కడ? కలెక్టర్ దృష్టికి ఎందుకు రాలేదు?....**

ఇంత భారీ స్థాయిలో ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే పరవాడ తాసిల్దార్ ఏమి చేస్తున్నారు? ఎందుకు లేవు? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో మిన్నంటుతున్నాయి.



**ప్లాట్లుగా ముక్కలు -- అమాయకులకు మోసం....**

అక్రమంగా ఆక్రమించిన భూములను ప్లాట్లుగా విభజించి లక్షల్లో అమ్ముతున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. చట్టబద్ధత లేని పత్రాలతో సాధారణ ప్రజలను మోసం చేస్తూ కోట్ల రూపాయల దందా నడుస్తోందని స్థానికులు చెబుతున్నారు. భవిష్యత్తులో ఈ కొనుగోలు దారులే పెద్ద సమస్యల్లో చిక్కుకునే ప్రమాదం ఉంది.

**దేశపాత్రునిపాలెంలోనూ అదే కథ.....**

సర్వే నెంబర్ 133లో 15 సెంట్ల ప్రభుత్వ భూమిని ముక్కలుగా చేసి ప్లాట్లుగా మార్చిన ఘటన మరో ఉదాహరణ. పంట కాలువను సైతం మళ్లించి స్థలాలుగా మార్చడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెబుతోంది. ఒక్కో ప్లాట్‌ను రూ.5 లక్షలకు అమ్ముతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారుల కళ్లకు పడకపోవడం ఆశ్చర్యం కాదు... అనుమానం.

**అధికారులపై పెరుగుతున్న ఒత్తిడి..**

ఫిర్యాదులు చేసిన వారిపై బెదిరింపులు వస్తున్నాయన్న వార్తలు మరింత తీవ్రతను చాటుతున్నాయి. ప్రజలు భయంతో నోరు మెదపలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే కొనసాగితే ప్రభుత్వ భూములు పూర్తిగా భూదందా దారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. "వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం" అనే అధికారుల సర్వసాధారణ సమాధానం ఇప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించడం లేదు. ఎందుకంటే ఇప్పటివరకు కనిపించింది చర్యలు కాదు... ఆలస్యం మాత్రమే. మంత్రిపాలెం, దేశపాత్రునిపాలెం భూ ఆక్రమణలపై తక్షణ విచారణ బాధ్యులపై క్రిమినల్ కేసులు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రభుత్వ భూముల రక్షణకు కఠిన చర్యలు ఇక ఆలస్యం చేస్తే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు... వ్యవస్థపై ప్రజల నమ్మకానికి సంబంధించిన పరీక్ష.

# అంబేద్కర్ జయంతిని విజయవంతంగా నిర్వహించాలి

**-బహుజన సమాజ్ పార్టీ**

**భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్**

**- కత్తుల కాన్షీరామ్**



**నకిరేకల్ మార్చి 28 (క్విక్ టుడే న్యూస్)**

నకిరేకల్ నియోజకవర్గం పరిధిలో ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదినోత్సవాల నిర్వహణకు సంబంధించి ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ చంద్రశేఖర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పార్లమెంటు చీఫ్ జోన్ ఇన్‌చార్జి ప్రభు కుమార్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మరియు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి శ్రీకాంత్ మంచాల పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.అలాగే రాబోయే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి భారీ జన సమీకరణతో కార్యక్రమం నిర్వహించాలని నాయకులు సూచనలు జారీ చేశారు. అందులో భాగంగా నూతనంగా పార్టీ లో సభ్యత్వం ఇచ్చి పార్టీ లో జాయిన్ చేసుకోవటం జరిగింది ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంటు ఇన్‌చార్జి కత్తుల కాన్షీరామ్ , నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గ్యార శేఖర్ నియోజకవర్గ నాయకులు శెట్టిపల్లి కాశిరాం , శోభ నియోజకవర్గ కోశాధికారి బుర్రి శంకర్ కొత్తపల్లి ప్రభాకర్ మైసయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఇంటికీ చేరేలా జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

